28.03_Thur-Tharanam 1-8.qxd 3/27/2024 9:16 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం మార్చి 28 2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం – శిశిర ఋతువుఫాల్గుణ మాసం – బహళ పక్షంతిథి:తదియ సా4.26 వరకువారం:గురువారం(బృహస్పతివాసరే)
నక్షత్రం:స్వాతి సా4.29 వరకుయోగం:హర్షణ రా9.15 వరకుకరణం:విష్టి సా4.26 వరకు తదుపరి బవ తె4.50 వరకువర్జ్యం:రా10.24 – 12.05దుర్ముహూర్తము:ఉ10.03 – 10.51మరల మ2.54 – 3.42అమృతకాలం:ఉ7.01 – 8.44రాహుకాలం:మ1.30 – 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 – 7.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 178 వైఎస్ఆర్/కడప గురువారం 28 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 178 YSR/KADAPA Thursday, 28 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## నువ్వో శక్తిస్వరూపిణివి.. ఓ అరాచకవాదిని జైలుకు పంపావ్

న్యూఢిల్లీ, మార్చి 27 (తరణం బ్యూరో):పశ్చిమ బెంగాల్‌లోని బసిర్‌హట్ ఎంపీ టికెట్ పొందిన సందేశ్‌ఖాలీ బాధితురాలు రేఖా పత్రాకు ప్రధాని మోదీ నేరుగా ఫోన్ చేశారు.ఎన్నికల సన్నాహాలు ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. రేఖా అభ్యర్థిత్వంపై స్థానిక ప్రజలు ఏమనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. బెంగాలీలో ఫోన్ సంభాషణ మొదలుపెట్టిన మోదీ.. 'దుర్గా పూజకు నెలవైన బెంగాల్‌లో నువ్వో శక్తి స్వరూపిణివి. ఓ అరాచకవాదిని జైలుకు పంపావ్. ఎన్నికల్లో మీ మీద పెద్ద బాధ్యత ఉంచాం. మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. మహిళల గౌరవం కోసం బసిర్‌హట్‌లోనే కాదు. యావత్ బెంగాల్‌లోనూ పోరాటం సాగిద్దాం' అని సూచించారు. సందేశ్‌ఖాలీలో మహిళలు గొంతెత్తగలగడం సామాన్య విషయం కాదని, తృణమూల్ పాలనతో విసిగిపోయిన బెంగాల్ నారీశక్తి ఈసారి తమకు అండగా ఉంటుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిగా రేఖా పత్రా స్పందిస్తూ "మీరు మా పాలిట దేవుడిలా వచ్చారు. ఆ శ్రీరాముడే మాతో ఉన్నట్లుగా భావిస్తున్నాం. 2011 నుంచి ఇక్కడ ఎవరం ఓటు వేయలేదు. ఈ సారి హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించండి" అని కోరారు. సందేశ్‌ఖాలీలో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాజహాన్ షేక్, అతడి అనుచరులు మహిళలపై లైంగిక వేధింపులు, భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఇటీవల తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అరెస్టు చేసేందుకు వెళ్లిన ఈడీ అధికారులపై షాజహాన్ అనుచరులు దాడికి కూడా పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో




జరుగుతున్న దారుణాలను, వాటికి తృణమూల్ మద్దతు ఇస్తుండడాన్ని మోదీ ఇప్పటికే పలుసార్లు ప్రస్తావించారు. కాగా, బెంగాల్ సీఎం మమతాబెనర్జీని ఎదుర్కొనేందుకు సందేశ్‌ఖాలీని బీజేపీ ఓ ఆయుధంగా ఎంచుకుంది. ఈ క్రమంలో షాజహాన్ అకృత్యాలపై మహిళలు సాగించిన ఆందోళనలకు నాయకత్వం వహించిన రేఖా పత్రాను బసిర్‌హట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. సందేశ్‌ఖాలీ ఈ నియోజకవర్గం పరిధిలోకే వస్తుంది. తృణమూల్ తరఫున ఇక్కడినుంచి హాజీ నరుల్ ఇస్లామ్ పోటీ చేస్తున్నారు.

## అందరి దృష్టి తమిళనాడుపైనే.. నేడే తొలి దశ నామినేషన్లకు చివరి తేదీ




దిల్లీ: మార్చి 27 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల మొదటి దశ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ నేడు(బుధవారం)తో ముగియనుంది. అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన మార్చి 28న జరగనుంది.అదే విధంగా మార్చి 30న నామినేషన్లు ఉపసంహరణ

ఉంటుంది. ఇక.. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభం కానుంది.దేశవ్యాప్తంగా జరగనున్న లోక్ సభ ఎన్నికలను ఎన్నికలు సంఘం మొత్తం ఏడు విడతల్లో నిర్వహించనుంది. మొదటి దశలో 102 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. తమిళనాడులో ఒకే దశలో మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదే విధంగా అరుణాచల్ ప్రదేశ్ 60 అసెంబ్లీ స్థానాలు, సిక్కింలోని 32 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 19న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది.ఔటర్ మణిపూర్‌లోని 15 అసెంబ్లీ స్థానాలకు కూడా మొదటి దశలో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ ఎన్నికలను మొత్తం 21 రాష్ట్రాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఒకే దశలో 10 రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియనున్నాయి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## లిక్కర్ స్కాం కేసు: కేజ్రీవాల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు..

ఢిల్లీ: మార్చి 27 (తరణం బ్యూరో)ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్‌ను చేస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఢిల్లీ హైకోర్టు రిజర్వ్ చేసింది.సాయంత్రం తీర్పును వెల్లడించనుంది.కాగా దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడీవేడి వాదనలు జరిగాయి.ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరుపున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. కేజ్రీవాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి విడుదల చేయాలి. నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైంది. లిక్కర్ కేసులో అప్రూవర్లుగా మారిన వారిని నమ్మడానికి లేదు. కేజ్రీవాల్ అరెస్ట్‌లో ఈడీకి ముందస్తు ఆలోచన.. రాజకీయపరమైందన్నారు. అనంతరం.. కేజ్రీవాల్ అరెస్ట్, మధ్యంతర ఉపశమన పిటిషన్లపై ప్రత్యుత్తరం దాఖలు చేయడానికి సమయం ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈరోజు సాయంత్రం తీర్పును వెల్లడించనుంది.లాయర్లపై హైకోర్టు సీరియస్..మరోవైపు కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ లీగల్ సెల్ కోర్టు ప్రాంగణాల్లో ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కోర్టుల్లో నిరసనలు చేపడితే పరిణామాలు



తీవ్రంగా ఉంటాయి. న్యాయస్థానాల కార్యకలాపాలను ఆపకూడదు. అలా ఎవరైనా చేస్తే అది ప్రమాదకర చర్యే. ఈ అంశంపై గురువారం విచారణ చేపడుతాం" అని కోర్టు వెల్లడించింది.ఇదిలా ఉండగా.. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన కస్టడీ రేపటితో (మార్చి 28) ముగియనుంది. గురువారం దర్యాప్తు అధికారులు ఆయనను కోర్టులో హాజరుపర్చనున్నారు.

## ఇడుపులపాయకు వైఎస్ విజయమ్మ..

### జగన్ వెంటే






వైఎస్ఆర్ జిల్లా మార్చి 27 (తరణం బ్యూరో):వైసీపీ అధినేత జగన్ ఇడుపులపాయకు చేరుకున్నారు. ఆయన వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళుర్పించారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అయితే వైఎస్ జగన్ వెంట జగన్ కుటుంబ సభ్యులు, పార్టీ నేతలతో పాటు వైఎస్ విజయమ్మ కూడా పాల్గొన్నారు.జగన్ నేటి నుంచి ఎన్నికల ప్రచార యాత్రకు సిద్ధమవుతున్నారు. మేమంతా సిద్ధం అనే పేరుతో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ ఆయన 21 రోజుల పాటు యాత్ర చేయనున్నారు. రెండోసారి అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో ఆయన ఈరోజు యాత్రకు బయలుదేరారు.తమకే మద్దతని...అయితే ఇడుపులపాయకు విజయమ్మ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటు వైసీపీ అధినేతగా కుమారుడు జగన్ ఉన్నారు. ఇద్దరూ వేర్వేరు పార్టీలో ఉండటంతో వైఎస్ విజయమ్మ ఎవరికి మద్దతు తెలుపుతారన్న

ఉత్కంఠ ఇటు పార్టీ నేతల్లోనూ, ప్రజల్లోనూ నెలకొని ఉంది. అయితే ఈరోజు ఇడుపులపాయకు వైఎస్ విజయమ్మ హాజరు కావడంతో ఆమె మద్దతు జగన్ కే

ఉందని చెప్పినట్లయిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.

## అమెరికా వంతెన ప్రమాదంలో నిలిచిపోయిన గాలింపు చర్యలు.

### . ఆరుగురి మృతి

బాల్టిమోర్: మార్చి 27 (తరణం బ్యూరో)అమెరికాలోని బాల్టిమోర్‌లో జరిగిన వంతెన ప్రమాదంలో గల్లంతైన ఆరుగురూ మరణించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు.

వారి ఆచూకీ కోసం చేపట్టిన గాలింపును బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) ఉదయం వరకు నిలిపివేస్తున్నామని ప్రకటించారు. వీరంతా వంతెనపై గుంతలు పూడుస్తున్నారని మేరీలాండ్ రవాణాశాఖ కార్యదర్శి పాల్ వైడెఫెల్డ్ తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో నది లోతు, కనిపించకుండా పోయిన తర్వాత గడిచిన సమయాన్ని బట్టి చూస్తే మరణించి ఉంటారని వారిని నియమించుకున్న కంపెనీ బ్రానర్ బిల్డర్స్ పేర్కొంది.పటాప్స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెనను నౌక ఢీకొనడంతో (%ఢీుశ్రీఱవఎశీతీవ ఎతీఱసస్త్రవ షశీశ్రీశ్రీaజూంవ%) వంతెన మొత్తం కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. నౌక ఢీకొనగానే వంతెన పిల్లర్ బొమ్మలా విరిగిపోయింది. ఆ వెంటనే సెకన్లలోనే వంతెన కూలింది. దీంతో ఆ సమయంలో వంతెనపై వెళ్తున్న వాహనాలన్నీ నదిలో పడిపోయాయి. పలువురు గల్లంతయ్యారు.అసాంజేకు ఊరటపడిపోయిన వారిలో ఇద్దరిని సహాయక సిబ్బంది కాపాడారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు ఢీకొన్న



నౌకలోనూ మంటలు చెలరేగాయి. అందులోని సిబ్బంది అంతా భారతీయులే. వారంతా క్షేమంగానే ఉన్నారు. తొలుత నౌకలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే ప్రమాద సంబంధ సమాచారాన్ని నౌకా సిబ్బంది అధికారులకు అందించారు. మరుక్షణం వంతెనపై వాహనాలను ఆపేయడంతో భారీ ముప్పు తప్పింది. రాత్రి కావడం.. వాహన సంచారం తక్కువగా ఉండడంతో ప్రాణనష్టం తీవ్రత తగ్గింది.

## జగన్ డబ్బుల డంప్‌ను ఎప్పుడు పట్టుకుంటారు:

### నారా లోకేశ్

అమరావతి మార్చి 27 (తరణం బ్యూరో): జగన్ అయిదేళ్ల అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్)లో ఆయన పోస్టు చేశారు.జగన్‌ను శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్‌లో బంధించాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చారన్నారు. చీప్ ట్రిక్స్‌తో ప్రజాభీష్టాన్ని తారుమారు చేయాలని అధికార పార్టీ చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు."ఎన్నికల్లో ఎలాగూ గెలవడం సాధ్యం కాదని తేలిపోవడంతో వైకాపా నేతలు తాయిలాలతో ఓటర్లను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. రేణిగుంటలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన గోదాంలో రాష్ట్రవ్యాప్తంగా పంపకానికి సిద్ధంగా ఉంచిన చేతి గడియారాలు, స్పీకర్లు, విసనకర్రలతో పాటు మొత్తం 52 రకాల



వస్తువుల డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెదేపా ఫిర్యాదు చేయడంతోనే వైకాపా తాయిలాల డంప్‌ను పట్టుకున్నారు. మరి ఇసుక, లిక్కర్‌లో జగన్ దోచుకొని ఎన్నికల్లో పంచడానికి సిద్ధం చేసిన డబ్బుల డంప్‌ను ఎప్పుడు పట్టుకుంటారు? ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికి కిలో బంగారం ఇచ్చినా ప్రజల్లో మీపై నెలకొన్న ప్రజాగ్రహ జ్వాలలను అడ్డుకోవడం సాధ్యం కాదన్న విషయాన్ని సీఎం గుర్తించాలి" అని నారా లోకేశ్ పేర్కొన్నారు

28.03_Thur-Tharanam 1-8.qxd 3/27/2024 9:16 PM Page 2



# ప్రతిభ చాటిన ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు



రాజంపేట.మార్చ్.27 (తరణం ప్రతినిధి)ఈనెల 24, 25, 26వ తేదీలలో కన్యాకుమారి లో జరిగిన జాతీయ స్థాయి సిలంబం ఛాంపియన్షిప్ (కర్ర సాము)లో ప్రతిభ చాటి పథకాలు సాధించారని మాస్టర్లు రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ గణేష్ లు తెలిపారు. నేషనల్ సిలంబం(కర్ర సాము) ఛాంపియన్ షిప్ లో తమ క్రీడాకారులు సురుల్ వాల్ విభాగంలో టి.శివకుమార్ రజత పతకం, వై.గంగాధర్, టి.రేవంత్ రెడ్డి కాంస్య పథకాలు, ఈటె విభాగంలో కె.ఎల్ భరణి కుమార్ కాంస్య పతకం, కృతిక రెడ్డి రజత పతకం సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించినప్పుడే సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని, తమ అకాడమీ ద్వారా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడం గర్వకారణమని తెలియజేశారు.

# వై వి సుబ్బారెడ్డితో మోగిన దక్షిణంలో ఎన్నికల ప్రచారం

## మీ"వాసుపల్లిని" మెజారిటీతో గెలిపించండి
## విజయోత్సవ ర్యాలీగా సాగిన వాసుపల్లి ప్రచార యాత్ర

(విశాఖపట్నం.మార్చి27, తరణం ప్రతినిధి)దక్షిణంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచార శంఖం ను పెద్దలు వై వి సుబ్బారెడ్డి పూరించారు.ఆనవాయితీగా 35వ వార్డు పూర్ణ మార్కెట్ కనకదుర్గమ్మ ఆలయంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ,ఉత్తరాంధ్ర సమన్వయకర్త,రాజ్యసభ సభ్యుడు వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పూజలు చేసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రచారాన్ని ఆరంభించారు.35 వ వార్డులో రథసారదులుగా వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రచార రథాన్ని కదిలించారు. ముందుగా వైవి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీతో కలిసి కూటమి పేరుతో వైసిపి పై దాడి చేయడానికి వస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసే పార్టీతో జత కట్టిన కూటమికి ప్రజల ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఇక్కడ నుండే పాలన చేస్తారని చెప్పారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించి ముందుగా పోరాటానికి మద్దతు ఇచ్చిన పార్టీ వైసిపి అని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికలు పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్నాయని, ప్రజల శ్రేయస్సు సంక్షేమానికి పథకాలు రూపాయి అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లోకి నేరుగా చేర్చిన వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. దక్షిణంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని, అలానే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరిగిందని,70 వేల గడపలకు 20,500 ఇల్లు పేదలకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. 175 నియోజకవర్గాల్లో దక్షిణ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ప్రజలను కోరారు.ఇక్కడ దుర్గమ్మ వారి ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మళ్లీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలు దీవెనలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యేగా మళ్లీ కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో వాడి



వినిపించేందుకు ఇక్కడి ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ ని రెండు లక్షల మెజార్టీతో మనమంతా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ డైనమిక్ లీడర్ వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవలు, జగనన్న అందించిన సంక్షేమ అభివృద్ధి ఈ ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో 175 కూడా ప్రజలు ఆశీర్వచనాలు అందిస్తారని అన్నారు. మహిళలకు బీసీలకు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ మళ్లీ ముఖ్యమంత్రినీ చేసుకోవాలన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం సాధ్యం కాదన్నారు. విజయోత్సవ ర్యాలీగా సాగిన ప్రచార యాత్రలో ప్రజలు ఎక్కడికక్కడ హారతులు పడుతూ పూల వర్షం కురిపించారు. ఇక దక్షిణ వైసీపీ శ్రేణులు ఆనంద హేళతో నృత్యాలు చేసి వాసుపల్లి ప్రచార యాత్రకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి,వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ,గ్రంథాలయ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, నియోజకవర్గ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్, గరికిన గౌరీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరి జోన్స్, కోడూరు అప్పల రత్నం, భారీ సంఖ్యలో దక్షిణ నియోజకవర్గ వైసిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పకీరుపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం ప్రచారం



సిద్ధవటం మార్చి 27(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవరెడ్డి తో బుధవారం ఉదయం పకీరు పల్లె లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని జోష్యం పలికారు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ని కడప అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించాలని యువత మహిళలు తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారు తెలిపారు

# రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రజలకు ఆర్థికాభివృద్ధి..

## ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్



నెల్లూరు మార్చి 27(తరణం బ్యూరో )రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారని,రాబోయే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు.గూడూరులోని సనత్ నగర్ తదితర ప్రాంతాల్లో వైకాపా అద్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ ప్రచారంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పాల్గొన్నారు.స్దానిక నాయకులు,కార్యకర్తలతో ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు.స్దానికులు మేరిగ మురళీధర్ కు ఘన



స్వాగతం పలికారు.వైకాపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్దించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ..దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి సమర్దవంతంగా అమలు చేశారన్నారు.కులమతాలకు అతీతంగా పథకాలు నేరుగా లబ్దిదారులకు అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు.వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే వీలుంటుందని,వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోమిడి శ్రీనివాసులు,నాగులు,సురేష్ రెడ్డి,గిరిబాబు,కోదండరామయ్య,సాయి,హాషిమ్,పూర్ణ,అశోక్,బాలు,అల్తాఫ్,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరభద్ర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు..



నెల్లూరు మార్చి 27(తరణం బ్యూరో )రాపూరు మండలంలోని అక్కమాంబపురం, సైదాపురం మండలంలోని రాజుల ఎరుగుంటపాళెం గ్రామాల ఆరాధ్య దైవం.. శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మరియు సిద్దయ్య స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్ట కుంభాబిషేక మహోత్సవ వేడుకలు రాజుల ఎరుగుంట పాళెం గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం విఘ్నేశ్వర పూజ, కలిశ స్దాపన, మంత్ర పుష్పం, హోమాలు వంటి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులు విరివిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# మారెమ్మ తల్లి జాతర కు ముక్కింటేశ్వర స్వామి తిరునాల కు హాజరైన నిస్సార్ అహమ్మద్,

## నరేష్ కుమార్ రెడ్డి.
## ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు, నాయకులు.

మదనపల్లి మార్చి 27, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి మండలం కోటవారిపల్లి తాండా నందు భక్తిశ్రద్ధల మధ్య మారెమ్మ తల్లి జాతర జరిగింది. బుధవారం జరిగిన ఈ జాతర కు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థినిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సి బి. నరేష్ కుమార్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు హరి కృష్ణ నాయక్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే దుశ్శాలువ, పూల మాల తో సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మారెమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని సకాలంలో మంచి వర్షాలు కురిసి, ప్రజలంతా పాడిపంటలు ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా త్వరలో జరగబోవు ఎన్నికల్లో శాసనసభ అభ్యర్థి గా తాను మరియు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ప్రజల మద్దతు అమ్మవారి ఆశీస్సులతో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలంతా గత ఐదు సంవత్సరాల జగనన్న పాలనలో చూసిన సంక్షేమం అభివృద్ధిని గమనించి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను అమలు చేసిన నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో తనను గెలిపిస్తే ప్రజల పక్షాన నిలచి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానన్నారు. మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే రెండవసారి జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న, కరోనా విపత్తు వచ్చిన అన్నింటిని అధిగమించి ప్రజల పక్షాన నిలచి ప్రతి గడపకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైయస్సార్సీపి అన్నారు. కావున మరొకసారి జగనన్న ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే మరిన్ని పథకాలతో పాటు అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మారుస్తారని తెలిపారు.



అలాగే మదనపల్లి నియోజకవర్గం రామ సముద్రం మండలం ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో వెలిసన ముక్కింటేశ్వర స్వామి తిరునాల కు మదనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మరియు మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు నరసాపురం గ్రామస్తులు పూల మాలలతో మేళతాలలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించు కొన్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

28.03_Thur-Tharanam 1-8.qxd 3/27/2024 9:16 PM Page 3



# కూటమి తో చంద్రబాబు మరోసారి ముస్లిం లను మోసం చేస్తున్నారు.

**టిడిపి, జన సేన, వైకాపా కు ఓటు వేసిన బిజెపి కే వెళ్తుంది.**

**ఓటు తోనే ఈ పార్టీలకు గుణపాఠం చెప్పాలి.**

**మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్.**



మదనపల్లె మార్చి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కేంద్రంలోని బిజెపితో కలసి నడుస్తున్న టిడిపి, జనసేన, వైసీపీలకు ముస్లిం మైనార్టీల ఓట్లు అడిగే నైతికహక్కు లేదని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ముస్లింల హక్కులకు భంగం కలిగించే ఎన్.ఆర్.సి, సిఏఏ చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకొస్తే అప్పట్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ నాయకులు వాటిని నల్లచట్టాలుగా అభివర్ణించి, అ చట్టాలను రద్దు చేయాలని నిరసనలు తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. కాగా బుధవారం మదనపల్లి పట్టణంలోని బెంగళూరు బస్టాండులో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రజాగళం బహిరంగ సభలో పాల్గొనడం ముస్లిం మైనార్టీలను మభ్య పెట్టడానికేనని ఆరోపించారు. ఆయన మదనపల్లి పర్యటన ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కేవలం స్వార్ధ ప్రయోజనాల కోసమే చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలను పావులుగా వాడుకుంటు న్నారన్నాని, ఆయన ఎన్డీఏ కూటమికి మద్దతు తెలపడం పెద్ద తప్పిదమన్నారు. దివంగత మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఎంతో మేలు చేశారని, అయితే ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లింల మనో భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన పరోక్షంగా కేంద్రం అమలు చేస్తున్న చట్టాలకు మద్దతునిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి, వైసిపి, జనసేన పార్టీ లకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు జరగాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీలు, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. నాయకులు డాక్టర్ ఎస్.కే.బాషా, సురేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ కేవలం స్వార్ధ ప్రయోజనాల కోసమే చంద్రబాబు బిజెపితో పొత్తు పెట్టుకున్నారని,అప్పుడు నల్ల చట్టాలుగా ఉన్న ఎన్.ఆర్.సీ, సీఏఏలు ఇప్పుడు తెల్ల చట్టాలుగా ఎలా మారాయని సూటిగా ప్రశ్నించారు. ముస్లింలకు మరోసారి కుచ్చుటోపీ పెట్టేందుకు చంద్రబాబు పన్నాగం పన్నుతున్నారని, దీనిని రాష్ట్రంలోని ముస్లింలు, ప్రజలు గ్రహించి బిజెపి మరియు ఆ టిడిపి, జనసేన, వైసీపీలకు ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా, మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆయేషా, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు చలపతి, సమీర్, పాలేటి, మహబూబ్ పీర్, సీనియర్ నాయకులు మస్తాన్, అమీర్ జాన్, మహమ్మద్ అలీ, నాగరాజ, శరత్ కుమార్ రెడ్డి, అన్వర్, సయ్యద్, ఖాసీం, సోను, విజయ్ కుమార్, షమి, రిజ్వానా, ప్రమీల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల సదన్ లో న్యాయవాది సాయి కృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలు..



నెల్లూరు మార్చి 27(తరణం బ్యూరో )గూడూరు పట్టణం నరసింగరావు పేటలో ఉన్న బాలసదన్ లో మంగళవారం గూడూరు కు చెందిన న్యాయవాది చిల్లకూరు సాయి కృష్ణా రెడ్డి చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుని చిన్నారులకు స్వీట్లు, వస్తు సామాగ్రి అందజేశారు. కార్యక్రమం లో కార్యాలయం అధికారిని అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్ధి షాజహాన్ బాషా ను మర్యాద పూర్వ కంగా కలసిన సీనియర్ సిటీజన్స్.



మదనపల్లి మార్చి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి షాజహాన్ బాషా ను సీనియర్ సిటీజన్స్ మర్యాద పూర్వ కంగా కలిశారు. బుధవారం సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్. మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో షాజహాన్ బాషా ఇంటి వద్ద కలుసు కొని దుశ్శాలువ, పూల మాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీనియర్ సిటీజన్స్ సమస్యలను షాజహాన్ బాషా దృష్టి కి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర పెన్షన్స్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవలే విజయవాడ నందు టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను నేరుగా కలిసి మాట్లాడటం జరిగిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ సిటిజన్స్ మరియు పెన్షనర్స్ సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చా మన్నారు. అదే విధంగా మదనపల్లె కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయడానికి మద్దతు తెలిపిన షాజహాన్ భాషకు కృతజ్ఞతలు చెప్పారు. పెన్షనర్స్ పార్టీకి మరియు సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తే మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తో సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

# ధనార్జనే ధ్యేయంగా ఏర్పాటైన కార్పొరేట్ విద్యాసంస్థలని బహిష్కరించండి

**-ర్యాంకులు,ఫీజులపేరుతో విద్యార్ధులను శవాలుగా మారుస్తున్నాయి.**

**-పదవతరగతి పరీక్ష కేంద్రాలవద్ద విద్యార్థులకు అవగాహన.**

**-పి డి ఎస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్.**



కడప, చిన్నచౌకు, మార్చి- 27-(తరణం విలేఖరి)-ర్యాంకులు, ఫీజులపేరుతో విద్యార్థులను శవాలుగా మారుస్తున్న నారాయణ,శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చేరవద్దని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం పిడిఎస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ అన్నారు.పిడిఎస్ యు ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షకేంద్రాలవద్ద బుధవారం వారు వివిధ పరీక్షాకేంద్రాలవద్ద విద్యార్థులనుకలసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ.... నారాయణ, శ్రీచైతన్య కళాశాలలలో ప్రతిఏటా 90 నుండి 100 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని కార్పొరేట్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలుచేయడమే దీనికి కారణమన్నారు.కళాశాలలో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఎలాంటి ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఉండవని కేవలం విద్యార్థులతో బట్టి కొట్టించడంతోనే సరిపెట్టుకున్నారని దీనివలన రోజుకు16 గంటలు బట్టిచదువులు చదవలేక, నిద్రకరువై మానసిక ప్రశాంతతలేక, హింసభరించలేక బలవన్మరణాలకు ఒత్తిడితోనే పాల్పడుతున్నారని, ఆవిషయాన్ని విద్యార్థులు లేఖలో స్వయంగా ఒత్తిడితోనే చనిపోతున్నట్లు రాసినప్పటికి పోలీసుయంత్రాంగం,పాలక ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. కార్పొరేట్ నారాయణ, శ్రీచైతన్య కళాశాలలో సొంతంగా గృహాలు ఏర్పాటు చేసుకుని ఏటా కోట్లాదిరూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇన్ని జరుగుతున్నా ఇంటర్ అధికారులు మాత్రం ప్రేక్షకపాత్రలో ఉంటున్నారని వారు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర నాయకులు మనోజ్,విగ్నేష్, శ్రీనివాసులురెడ్డి,అల్లాభాషా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



రాజంపేట. మార్చ్ .27 (తరణం ప్రతినిధి)మండల పరిధిలోని ఊటుకూరు సమీపంలో గల అశోక్ గార్డెన్స్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు.వారి బంధువులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వత్తలూరు వడ్డి పల్లెకు చెందిన బుర్సు హరి (24) చిట్వేలి మండలం వడ్డీ పల్లెకు చెందిన శ్రీలేఖతో సుమారు ఐదు నెలల క్రితం వివాహం జరిగినట్లు తెలిసింది. అయితే భార్య భర్తలు ఇరువురు బుధవారం చిట్వేలుకు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా అశోక్ గార్డెన్స్ వద్ద జాతీయ రహదారిలో వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య శ్రీలేఖకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు రాజంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివాహమైన ఐదు నెలలకే రోడ్డు ప్రమాదం రూపంలో భర్త దూరం కావడంతో శ్రీలేఖ, మృతుడి బంధువులు బోరున విలపించడంతో ఆసుపత్రి వద్ద రోదనలు మిన్నంటాయి.

# వ్యక్తిగత విమర్శలు చేయొద్దు...

**ప్రశాంత వాతావరణంలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేద్దాం...**

**జిల్లా ఎన్నికల అధికారి, హరి నారాయణన్**



నెల్లూరు మార్చి 27(తరణం బ్యూరో )ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయకుండా, భారత ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా అన్ని ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. ఫామ్ ఏ, ఫామ్ బి లలో ఇంకుతో మాత్రమే సంతకాలు చేసి ఉండాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా ఇంకుతో సంతకం చేసి అందజేయాల్సి ఉంటుందన్నారు. పార్లమెంట్ అభ్యర్థులు 2ఎ, అసెంబ్లీ అభ్యర్థులు 2బి నూతన ఫార్మేట్లో నామినేషన్ పత్రాలను అందజేయాలన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆపై మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్ వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఒక ప్రపోజర్ ను, ఇతర అభ్యర్థులు పదిమంది ప్రపోజర్లను పొందుపరచాలన్నారు. అభ్యర్థులు ఒక ఎలక్షన్ ఏజెంట్ తో పాటు, మరొక అడిషనల్ ఏజెంట్ ను ఎక్స్పెండిచర్ వివరాల నమోదు కోసం నియమించుకోవచ్చని తెలిపారు. నామినేషన్ల చివరి రోజు మధ్యాహ్నం మూడు గంటల వరకు అఫిడవిట్లను ఆర్వోకు అందజేయాలని, ఏవైనా పొరపాట్లు ఉంటే ఆర్వో సూచనల మేరకు స్క్రూటినీ రోజు సరిచేసిన అఫిడవిట్లను అందజేసే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు ఎవరూ కూడా అసత్యపు ఫిర్యాదులు చేయవద్దని, వాస్తవమైన ఫిర్యాదులను చేసి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. సెక్షన్ 127 ఏ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్ ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్రణపై పబ్లిషర్ వివరాలు ముద్రించాలని, అలాగే ప్రింటర్లు తాము ప్రింట్ చేసే ప్రచార అంశాలపై తెలియ జేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 20,41,258 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని, వచ్చే నెల 15 వరకు ఫామ్ 6 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 6644 ఫామ్ 6 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి జి నారాయణ, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, మస్తానయ్య, బి.ఎస్.పి పార్టీ నుంచి శ్రీరామ్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఎదురెదురు కారు,బైక్ ఢీకొట్టడంతో వెంకటాద్రి అనే వ్యక్తి మృతి..



నెల్లూరు మార్చి 27((తరణం బ్యూరో )గూడూరు రూరల్ మండలం లో తిరువెంగలాయపల్లి సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో బాలాయపల్లి మండలం నిండలి గ్రామానికి చెందిన వెంకటాద్రి అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గూడూరు రూరల్ మండలం తిరు వెంగళాయపల్లి సమీపంలో గూడూరు నుండి స్వ గ్రామానికి వెళ్తుండగా వెంకటగిరి నుండి వస్తున్న కారు మోటర్ సైకిల్ ను ఢీ కొనడంతో వెంకటాద్రి అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఢీకొన్న వాహనం లో ఉన్న మరికొందరికి గాయాలు అయ్యాయి.ఈ మేరకు గూడూరు రూరల్ పోలీసులు ఘటన స్థలానికి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మనోజ్ కుమార్ తెలిపారు.

# జాతీయ సదస్సులో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ



రాజంపేట. మార్చ్ .27 (తరణం ప్రతినిధి)అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయసదస్సులో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-బ్లేజ్ 2కె-24 అను పేరిట ఎస్.వి యూనివర్సిటీ, ఈఈఈ విభాగం, తిరుపతిలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ విత్ వైర్లెస్ కంట్రోల్ అండ్ ఎన్విరాన్మెంటల్ మానిటరింగ్ బై యూజింగ్ సోలార్ పవర్ అను అంశంపై నమూనాను ప్రాజెక్టు ఎక్స్ పో లో ప్రదర్శించినందుకు బి.తేజరాజు, ఉమా మహేశ్వరి, తేజా శ్రావణి, ఉదయ్ లు మొదటి బహుమతి అందుకున్నారని తెలిపారు. అనంతరం ప్రతిభచాటిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలితలు అభినందించారు.

# ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో ముగిసిన వర్క్ షాప్




రాజంపేట.మార్చి.27 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఎంసీఏ విభాగంలో రెండురోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ బుధవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన శరత్, ట్రైనర్ మహీంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్, నాందీ ఫౌండేషన్ వారు కంప్యూటర్ లాంగ్వేజి పైథాన్ కోడింగ్ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) ద్వారా ఉద్యోగాలు ఎలా పొందాలి, అలాగే హెచ్.ఆర్ నందు శిక్షణ ఎలా పొందాలి అన్న విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని రంగాలలో ఉద్యోగాలు పొందడానికి పైథాన్ లాంగ్వేజీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ఎంసీఏ విద్యార్థునులు పైథాన్ లాంగ్వేజీలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతం సాఫ్ట్ వేర్ రంగంలో పైథాన్ కోడింగ్ పై పట్టు సాధిస్తే ఎన్నో ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవచ్చని ఉపన్యాసకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సి మదన కుమార్ రెడ్డి, ఏపీఎస్.ఎస్.డీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎ.జి.యం రమణయ్య

### ఆలయాలు సన్మార్గపు కేంద్రాలు
### సమిష్ఠికి చిహ్నాలు- ఎ.జి.యం రమణయ్య



అన్నమయ్య మార్చి 27 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలం దుద్యాల వడ్డెపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల కడప డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య బుధవారం సందర్శించి శ్రీవారిని దర్శించుకున్నారు.అంతకు ముందు వేదపండితులు ఆలయమర్యా దలతో ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి దర్శనం చేసుకుని అర్చకుల ఆశీ ర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూలగ్రామమైన దుద్యాలవడ్డెపల్లె లో సువిశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకర మైన ప్రాంతంలో ఇంతటి పెద్ద శ్రీవారి ఆలయం నిర్మించడంలో సమిష్టిగా కృషి చేసిన యువకులకు శ్రీవారి కృపాకటాక్షం ఎల్లవేళలా ఉఁటుందన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని సంకల్పించి దిగ్విజయంగా పూర్తిచేసిన ఆలయ ధర్మకర్తలు గ్రామపెద్దలు అందరికీ ఆయన అభినందనలు తెలియ జేశారు.ఇకముందు గ్రామస్తులందరూ ఐక్యంగా కలిసిమెలసి సమిష్టిగా ఆలయ పురోభి వృద్ధికి తోడ్పడుతూ ముందుకు సాగాలని అందుకు తమవంతు సహకారం ఎల్లవేళ లా వుంటుందని ఆయన అన్నారు. ఆయనవెంట ఎ.పి వడ్డెర మేధావుల ఫోరం నాయకులు జీవానందం వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధానకార్యదర్శి కె.మారుతిశంకర్ జిల్లా అధ్యక్షుడు సి.రెడ్డెయ్య ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల పెండింగ్ అర్జీలను పరిష్కరించండి..

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా
### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న
### కలెక్టర్ హరినారాయణన్






నెల్లూరు మార్చి 27(తరణం బ్యూరో )రాష్ట్రంలో ఓటర్ల చేర్పులు, మార్పులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ అర్జీలను పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఎన్నికల్లో నగదు, మద్యం సీజ్ చేసిన వాటి వివరాలను ప్రతిరోజు నివేదికలు పంపాలన్నారు. అలాగే ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా జరుగుతున్న మద్యం, నగదు తనిఖీలను పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎం.సి.ఎం. సి కుసంబంధించిన నివేదికను ప్రతిరోజు పంపాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి సి విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించుకునే సభలకు ర్యాలీలకు ముందస్తు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించడానికి కూడా ముందస్తు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నుండి జిల్లా కలెక్టర్ హరి.నారాయణన్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి,జగన్ రెడ్డికి బుద్ధి చెప్పండి

### : కొణతాల వెంకటరావు




(అనకాపల్లి.మార్చి27,తరణం ప్రతినిధి)ఎన్నికల నాడు ఊరూ వాడా తిరిగి ఒక్క ఛాన్స్ ఇమ్మని ప్రాధేయపడితే రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ అప్పటికే సిబిఐ ఈడి కేసులు ఉన్నప్పటికీ రాజశేఖర్ రెడ్డి కుమారునిగా ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలపై మోయలేని భారాలు వేసి, ఐదు సంవత్సరాలు పరదాలు చాటున హెలికాప్టర్ లో తిరిగి ఎన్నికలకు సిద్ధం అంటూ బస్సు యాత్రలు చేసి మరలా ప్రజలను మోసగించడానికి వస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. పది లక్షల కోట్లు అప్పులు చేసి 2లక్షల 38 వేల కోట్ల సంక్షేమ పథకాలకు అమలు చేశామని చెప్పున్నా జగన్ రెడ్డి, పన్నులు ఎందుకు పెంచినట్లు అని వెంకటరావు ప్రశ్నించారు. ఇంటి పన్నులు ప్రతి సంవత్సరం 15 శాతం పెంచి ప్రజలపై 1200 కోట్లు నెత్తిన వేశారని,ఆర్టీసీ చార్జీలు పెంచి 600 కోట్లు, 9 సార్లు కరెంటు చార్జీల పెంచి 70 వేల కోట్లు ప్రజలపై రుద్దారని, పెట్రోల్ డీజిల్ ధరలు దేశంలోనే ఎక్కువ రేట్లకు ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే వసూలు చేయడం చూస్తున్నామని,రవాణా చార్జీలు పెరిగిపోవడంతో నిత్యవసర వస్తువుల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని,జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చినందువల్ల ఓట్లు వేసిన ప్రజలపై పగబట్టినట్టు పన్నులు వేసి పగ సాదిస్తున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. మరొకసారి జగన్ కి ఓటు వేస్తే చెత్త పన్ను ముక్కిపిండి వసూలు చేస్తారని, మరో ఐదు సంవత్సరాలు ఇంటి పనులు 1000 రూపాయలు పన్ను 5000 రూపాయలు వసూలు చేస్తారని, అలాగే సమగ్ర భూ సర్వే పేరుతో ఇప్పటికే ప్రజలు భూముల్లో సర్వే రాళ్లపై జగన్ ఫోటో వేసుకున్నారని, పట్టాదారు పుస్తకాల్లో జగన్ ఫోటో, పిల్లలు బ్యాగులు, వస్తువులపై కూడా జగన్ ఫోటో లేకుండా ఏ ఒక్క దానిని వదలడం లేదని, రంగులు పిచ్చి పరకాష్టకు చేరిందని, ఈ పిచ్చి వల్ల ప్రజాధనం సుమారు 4 వేల కోట్లు దుర్వినియోగం చేశారని, ఇంతే కాకుండా ప్రజల ఆస్తులకు రక్షణ లేదని, భూ కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, హత్యలు మునుపెన్నడూ లేని విధంగా ఈరోజు విశాఖ అనకాపల్లి జిల్లాలో చూస్తున్నామని వెంకటరావు అన్నారు. నవరత్నాలు నవ మోసాలుగా బటన్ నొక్కడం కార్యక్రమంలో చూస్తూనే ఉన్నామని ఇటీవలే డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ విషయంలో ఫిబ్రవరి మాసంలో బటన్ నొక్కితే డ్వాక్రా గ్రూపుల్లో నేటికీ వారి అకౌంట్లో జమ కావడం లేదని, మార్చిలో చేయూత కార్యక్రమంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత, ఇటువంటి నయవంచకుడి నుండి నిరంకుశ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కావాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు వెంకటరావు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో భరణికాన శ్రీనివాసరావు పిల్లా తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కు అద్దం పట్టేలా మదనపల్లి ప్రజా గళం సభ.

### చంద్రబాబు పర్యటన తో కట్టు దిట్టమైన భద్రత.
### పోలీస్ పహారలో బెంగుళూరు బస్టాండ్.
### చంద్రబాబు రాకతో పార్టీ తో నూతన ఉత్సాహం.



మదనపల్లి మార్చి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి పట్టణం లో ప్రజా గళం సభ మార్పు కు అద్దం పట్టింది. మాజీ ముఖ్య మంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన తో కట్టు దిట్టమైన భద్రత ను ఏర్పాటు చేశారు. పోలీసు పహారలో బెంగుళూరు బస్టాండ్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గం లోని నిమ్మనపల్లి రామ సముద్రం మరియు మదనపల్లి రూరల్ మండలాలు నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకొన్నారు. చంద్రబాబు నాయుడు రాకతో పార్టీ తో నూతన ఉత్సాహన్ని నింపింది. గత ఏడాది ప్రాజెక్టు సందర్శన కోసం తంబళ్లపల్లి మదనపల్లె పుంగునూరు నియోజకవర్గాల్లో పర్యటన సందర్భంగా జరిగిన అపశృతుల నేపథ్యంలో చంద్రబాబు పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరవేసే లక్ష్యంగా సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి జనసేన బిజెపి పార్టీల

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష విజయానికి బలంగా పార్టీ శ్రేణులు సమాయత్తం చేసే దిశగా చంద్రబాబు ప్రసంగం కొనసాగింది. చంద్రబాబు రాకతో బెంగళూరు బస్టాండ్ పరిసర ప్రాంతాలు పసుపు మయంగా మారాయి. బుధవారం సాయంత్రం 5.30 గంటలకు స్థానిక బెంగళూరు రోడ్డు బిటి కళాశాల మైదానానికి హెలికాప్టర్ ద్వారా చంద్రబాబు చేరుకున్నారు. అక్కడ పార్టీ నాయకులు తమ నాయకుడి కి ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడ నుంచి బెంగళూరు బస్టాండ్ ప్రాంతం వరకు రోడ్డు మార్గంలో ప్రజలకు అభివాదం చేస్తూ రావడం జరిగింది. అనంతరం ఇఫ్తార్ విందులో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభ జరిగింది. అన్నమయ్య జిల్లా లో మొట్ట మొదటి బహిరంగ సభ ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేసే దిశగా నిర్వహించడం జరిగింది.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం. విశేష స్పందన.




కమలాపురం, మార్చి 27(తరణం విలేకరి)కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ఉన్నటువంటి స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులచే ఉచిత నేత్ర వైద్య శిబిరంఏర్పాటు చేయడమైనది. ముఖ్య అథిదులగా అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యుల డా"యస్. గురు అభిలాష్ ,.స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ యాగప్ప ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ పాల్గొన్నారు..ముఖ్య అథిదులు యస్. గురు అభిలాష్ మాట్లాడుతూ కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా ఉండటానికి మంచి పోషక పదార్థాలు కలిగిన ఆకుకూరలు, పండ్లు,చేపలు తీసుకోవాలన్నారు.స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషం అలాగే ఈ వైద్య శిబిరం వలన పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.అలాగే బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ యాగప్ప మాట్లాడుతూ ఈ నేత్ర వైద్యశిబిరం నందు 200 మందికి కంటి సంభందించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, డాక్టర్ గసూచనల మేరకు బి .సి. డి ఎస్. సంస్థ మందులు ఇవ్వడంజరిగిదన్నారు..అలాగే కొందరికి ఆపరేషన్ చెస్తామన్నారు. కొందరికి కంటి అద్దాలు ఉచితంగా త్వరలో ఇవ్వబడును. ఈ కార్యక్రమాంలో మేరీ ,శ్రీనివాసులు, శ్రీకాంత్,నాగజ్యోతి, తదితరులు పాల్లోన్నారు.



# మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో బైఠాయింపు

### మున్సిపల్ మేనేజర్ కి వినతిపత్రం.

### .కౌన్సలర్ గోపాలమ్మ వెంకటయ్య





పఠాన్ చేరు, మార్చి 27 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బీసీ కాలనీకి త్రాగునీరు, మౌళిక సదుపాయాలు, కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా పార్లమెంటు ఎన్నికలు బహిష్కరిస్తామని రెండవ వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. బుధవారం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో బైఠాయించారు 2వ వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు బిసి కాలనీ వాసులు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి కి వినతి పత్రాన్ని కాలనీ వాసులతో కలిసి కౌన్సిలర్ గోపాలమ్మ అందజేశారు. బొల్లారం మున్సిపాలిటీ రెండో వార్డ్ బీసీ కాలనీ 1983లో ఏర్పడిందని, నేటి వరకు మౌలిక వసతులు కల్పనలో గత పాలకులు ఆ కాలనీలో ఉన్న ఆరు వందల ఇండ్లు నాలుగు వేల మంది ప్రజానీకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె వాపోయారు. కనీసం లోకల్ వాటర్, మంజీరా వాటర్ కానీ లేని దుర్భర పరిస్థితి నెలకొని వుందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ వ్యవస్థ సరిగా లేదని, అభివృద్ధి చెందుతున్న సమయంలో కూడా నేటికీ వీధిలైట్లు సరిగా లేని కాలనీగా బీసీ కాలనీ మాత్రమే ఉందని చెప్పారు. సీసీ రోడ్డు, అంగన్వాడి కేంద్రం, బస్తి దావఖాన, కమ్యూనిటీ హాల్, రేషన్ షాపు, పార్కు, నోచుకోక పోవడం బీసీ కాలనీ యొక్క దుర్భర స్థితి అని చెప్పారు. నాలుగు వేల మంది ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతంలో రింగ్ రోడ్డుకు లోపల ప్రాంతంలో కనీసం వాకింగ్ ట్రాక్ లేకపోవడము చాలా దురదృష్ట కరం మౌలిక వసతులు కల్పనలో గత పాలకులు బీసీ కాలనీని పూర్తిగా గాలికి వదిలివేయడం జరిగిందన్నారు. గతంలో లోకల్ బాడీ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, లోకాయుక్త కోర్టుకి, మా సమస్యల గురించి అనేక సార్లు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎలాంటి స్పందన రాలేదు. గత 30 సంవత్సరాల నుండి ఓట్లు వేయించుకుంటూ అభివృద్ధిలో నిర్లక్ష్యం, కక్ష సాధింపు చర్యలు వల్ల తమ కాలనీ వాసులు ఎంతో వెనుకబడి పోయినట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ఓట్లు వేస్తూ వచ్చామని, తమకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించే లేదని, మేము కాలనీ వాసులందరూ నిర్ణయించుకుని వచ్చే మే 13 నాడు జరిగే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసమ్మ, భూమిక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన జిన్నారం.

### .ఎంపీపీ రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, మార్చి 27 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం గ్రామ వాసులు శీనంగారం నర్సమ్మ, ఈదిగని రాజు భార్య భూమిక మరణించిన విషయాన్ని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లిన కోరబోయిన నరేష్ యనగండ్ల నరేందర్ ఎర్రవల్లి ప్రవీణ్ రొయ్యపల్లి రవి కోరబోయిన నర్సింలు ఎరవలి బాలు మల్లేష్ యాదవ్ బాలయ్య తీసుకెళ్లగా రెండు కుటుంబాలకు ఐదు వేల చొప్పున పది వేలు ఆర్థిక సహాయం అందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబం, తదితరులు పాల్గొన్నారు.

# పాడైపోయిన బోర్లను బాగు చేయరా, గత రెండు సంవత్సరాల నుండి నీటికి కటకట

### ఎన్ని సార్లు పిర్యాదు చేసినా

### పట్టించుకోని అధికారులు..గుండె గణేష్ ముదిరాజ్





శేరిలింగంపల్లి, మార్చి 27 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్ పెట్ కాలనీలో నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బోర్లు పాడై పోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, వాటిని బాగు చేయాలని గ్రామస్తులు ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదులు చేస్తున్నప్పటికి అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ లోని మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ కాలనీ వాసులు అవసరాల కోసం కూడలి వద్ద ఒకటి, స్మశానం వైపు మరొకటి రెండు బోర్లు వేసి నీటి అవసరాలు తీర్చారు. కానీ అవి రెండు కూడా రెండు సంవత్సరాల నుండి పని చేయడం లేధు, పాడై పోవడం తో పాటు, వాటికీ విద్యుత్ కనెక్షన్ కూడా లేకపోవడంతో అవి వృధాగా ఉన్నాయి. ధీంతో కాలనీలో అరకొర నీటి వసతి తో కాలం వెళ్ళదీస్తున్నారు. వీటి విషయమై పలుమార్లు అధికారుల ధృష్టికి తీసుకెళ్లగా వారు వచ్చి పరిశీలించి వెళ్తున్నారే తప్పా బాగు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని వారు కోరుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీళ్లు సరిపోవడం లేదని, కొందరి ఇళ్లల్లో ఉన్న బోర్లలోను ఉండే నీరు కూడా సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లను బాగు చేసి నీటి సరఫరాను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మార్చి 27 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో పాటించే ఉపవాస దీక్షలో భాగంగా మార్తాండ నగరలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపల్ యాదవ్.ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనటం, రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరు కుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివరావు, ఎం.డి బషీరుద్దీన్, ఎం.డి గౌసుద్దీన్, ఎం.డి నజరుద్దీన్, ఎం.డి ఫిరోజ్, షేక్ చంద్ పాషా, సయ్యద్ నవాజ్ అలీ, రషీద్, ఎం.డి ఫాయిమ్, జానీ, గోపాల్ నాయక్, ఎం.డి ఇబ్రహీం, గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






నిర్మల్ మార్చ్ 27(తరణం బ్యూరో) ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గాల వారీగా ఎన్నికల విధులపై ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంగా, పోలింగ్ తర్వాత ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించవలిసిన విధులు, బాధ్యతలను ఆయన వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం లో సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ రోజున ఉదయం రాజకీయ పార్టీల ఏజెంట్ ల సమక్షం లో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఈవియం, వివిప్యాట్, కంట్రోల్ యూనిట్ లలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ సమయం ముగిసేలోపు క్యూ లైన్ లలో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందజేయాలని సూచించారు. ఓటర్ స్లిప్ తో పాటు ఆధార్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి 11 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతీ రెండు గంటలకు పోలింగ్ కు సంబంధించి రిపోర్టులను విధిగా అందజేయాలని సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత రిసీవింగ్ కౌంటర్లో అధికారులు కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం ఈవీఎంల ను కనెక్ట్ చేయడం, ఈవీఎం, మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎంలు సీల్ చేయడం, ప్రత్యేక సందర్భాలు, ఛాలెంజిడ్ ఓట్లు, టెండర్ ఓట్లు, నిబంధన-49 ఎం, 49 ఎంఎ, 49 ఓ, ఏఎస్డీ ఓటర్లు వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు బి.శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఏ. వేణుగోపాలరావ్, పి.నారాయణ వర్మ అధికారులకు శిక్షణ, అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, శిక్షణ నోడల్ అధికారి, డి.ఈ.ఓ రవీందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిర్యాదులు పట్టించు కోవాలి

### సాన్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ

### ఎస్పి జానకి షర్మిల







నిర్మల్ మార్చ్,27 (తరణం బ్యూరో)సాన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులు పరిసరాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల బుదవారం నిర్మల్ జిల్లా సాన్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ డా.జి, జానకి షర్మిల ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని అన్నారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది యొక్క విధులు మరియు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాన్ ఎస్సై సంతోషం రవీందర్, పోలీస్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# బొల్లబోయిన వారి వివాహ మహోత్సవ వేడుకల్లోపాల్గొన్న. .భేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, మార్చి 27 (తరణం ప్రతినిధి): సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్పల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్ లో చిరంజీవి బొల్లబోయిన లోకేష్ యాదవ్ తో చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి మోనికా యాదవ్ వివాహము జరిగినది. ఇట్టి వివాహ మహోత్సవానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన వధూవరులను చిలకా గోరింక లాగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ కలిసి ఉండాలని ఎన్ని కష్టాలు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఒకరికొకరు తోడుగా నీడగా నిలవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులను శ్రేయోభిలాషులను అందరినీ ఆహ్వానించిన వారు ముద్దం వరలక్ష్మి, ముద్దం దయానంద్ యాదవ్. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ యాదవ్, వార్త ఎడిటర్ వీర్ల శ్రీరామ్ యాదవ్, బిసి ఐక్యవేదిక యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, చిరంజీవి అందేలా వైభవ్ యాదవ్, మక్కర్ యాదవ్, హైదరాబాద్ గోల్డ్ మ్యాన్, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

28.03_Thur-Tharanam 1-8.qxd 3/27/2024 9:16 PM Page 6



# విలేకరుల పై ఎస్సై బూతు పురాణం.

- ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా.?
-ఎస్సై పై కేసు పెట్టడానికి నిరాకరించిన సీ.ఐ
-అవసరమైతే విలేకరుల పైన కేసులు పెడతా..!
-ఎస్సైని వెంటనే విధులనుంచి తొలగించాలి
-ఉన్నతాధికారులు ఫిర్యాదు
-డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ డిమాండ్





హైదరాబాద్ మార్చి 27 ( తరణం ప్రతినిధి)విలేకరులపై ఎస్పై నానా బూతులు తిడుతూ బూతుపురాన్ని తనదైన పద్ధతిలోవిరుచుకుపడ్డాడు. ఎస్ఐ పై సిఐ కి ఫిర్యాదు చేసిన కేసు పెట్టకపోవడం తో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామనిడీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు. ఒరేయ్ బామ్మర్ది బాడకౌ లంజా కొడకా ఒరేయ్... కాల్చి పడేస్తా నేను ఎవరనుకున్నావురా ఎస్పైని బంచత్ నా బిడ్డను ఇచ్చిన అల్లుడిని వేధిస్తావురా.? ఒరేయ్ ఆర్మూర్ పోలీసులు పీకుతున్నారా.? యాడికి రమ్మంటావు చెప్పురా నీ ఆర్మూర్ నడి రోడ్ మీదికి 100 మందిని తీసుకొని వస్తా యాడికి రమ్మంటావో చెప్పురా.? నేను ఆదిలాబాద్ అడవి బిడ్డను రా... అనీ జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్.ఐ రవీందర్ నోటి నుంచి వచ్చిన పచ్చి బూతు మాటలు ఇవి. ఖాకి డ్రెస్ వేసుకుంటే తాను ఏది చేసినా చెల్లుతుంది అంటే అహంకారంతో ఆ ఎస్పై నోటి నుంచి బూతు మాటలు వచ్చాయి. పోలీస్ శాఖ తలదించుకోవాల్సి ఉంటుంది. ఫ్రెండ్లీ పోలీస్ అంటూ ఉన్నంతాధికారులు సైతం ఎంతో మర్యాదగా వ్యవహరిస్తుంటే బాధ్యతగల ఎస్పైగా విధులు నిర్వహిస్తున్న జక్కుల రవీందర్ మాట్లాడిన బూతు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకు గొడవ ఎందుకు.?నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి నూతన నిర్మిస్తుంది.అయితే ఆ ఇంటి నిర్మాణం అనుమతికి విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణం చేస్తున్నారని విలేకరులు వెళ్లి ప్రశ్నించడంతో గొడవ ప్రారంభమైనట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణం పై ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు. అనుమతులు లేని ఆ భవనాన్ని పరిశీలించారు. అక్రమ నిర్మాణం పై చర్యలు మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం నిర్మించలేదని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పెర్కిట్ లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి మూడు అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ నుంచి అనుమతి పొందారని గ్రౌండ్ ఫ్లోర్ లో ఎలాంటి కట్టడాలు చేయకుండా పార్కింగ్ కోసం వదలవలసి ఉంటుందని ఆయన వివరించారు.మున్సిపల్ ద్వారా తీసుకున్నా అనుమతి ప్రకారం కాకుండా దానికి విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ కమిషనర్ పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలసి పరిష్కరించారు. అనుమతి ప్రకారం మూడంతస్తుల భవనాన్ని నిర్మించాల్సి ఉండగా నాలుగవ అంతస్తులో అక్రమంగా పెంట్ హౌస్ ను నిర్మించారని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మున్సిపల్ అనుమతి ప్రకారం సెట్ బ్యాక్ లేకుండా చేశారన్నారు.అక్రమ నిర్మాణం చేస్తున్న యజమాన్యురాలు పద్మావతికి నోటీసులు పంపించి చర్యలు తీసుకుంటామని విలేకరులకు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ రాజు. బూతు మాటలు మా మాట్లాడిన ఎస్పై పై ఫిర్యాదు చేసిన విలేకరులు. బూతు పదాలతో తమను దూషించిన ఎస్పై రవీందర్ పై చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు విలేకరులు చేశారు.అయితే.... డబ్బులు అడిగారని ముందుగా మీ మీద కేసులు పెట్టాల్సి వస్తుందని పరోక్షంగా ఆ ఎస్.ఐ కి అనుకూలంగా పోలీస్ అధికారులు మీ విలేకరుల పైనే ఐ.పీ.సీ సెక్షన్ 384 కేసు నమోదు చేస్తానని ఆర్మూర్ సీ.ఐ మాట్లాడుతున్నారంటూ విలేకరులు ఏది ఏమైనా తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందే.... కానీ బాధ్యతగల ఎస్పై హోదాలో ఉన్న జక్కుల రవీందర్ శెట్టి బూతు మాటలకు సామాన్యులు సైతం విస్తుపోతున్నారు.

# వరుస పరాజయాలతో నిద్రలేని రాత్రులు.. నేను కాబట్టి తట్టుకోగలిగా: స్టార్ హీరోయిన్



ఇంటర్నెట్‌డెస్క్: 'మార్చి 27 (తరణం బ్యూరో) క్రూ'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి కరీనాకపూర్ . ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.ఇన్నేళ్ల సినీ కెరీర్‌లో తాను ఎలాంటి విషయాలు తెలుసుకున్నానన్నది చెప్పారు. ముఖ్యంగా వరుస పరాజయాలు అందుకోవడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."నటిగా నా ప్రయాణం మొదలై దాదాపు పాతికేళ్లు అవుతుంది. ఎన్నో ఎత్తుపల్లాలు చూశా. నా కెరీర్‌లో విజయాల కంటే పరాజయాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా 'జబ్ వి మెట్' కంటే ముందు నా సినిమాలు చాలావరకూ బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యాయి. ఆ సమయంలో నేనెంతో బాధపడ్డా. "నా సినిమాలు ఎందుకు ఆడటం లేదు? అసలు సమస్య ఎక్కడ ఉంది?" అని ఆలోచిస్తూ ఏడ్చా. నిద్రలేని రాత్రులు గడిపా. నా సినిమాలు చూసిన వాళ్లందరూ.. నేను బాగున్నానని కామెంట్ చేశారు. కానీ, ఆశించిన విజయాన్ని మాత్రం అందుకోలేకపోయా. విజయాల కంటే కూడా పరాజయాల వల్లే అందరికీ తెలిశానని భావిస్తుంటా""కథల ఎంపిక విషయంలో ప్రత్యేకించి పలు అంశాలను పరిగణలోకి తీసుకునేదాన్ని కాదు. వచ్చిన ప్రతీ కథను అంగీకరించేదాన్ని. అన్ని చిత్రాల్లో నటించేదాన్ని. ఆయా చిత్రాల వల్ల ఎలాంటి ఫలితాలు ఉంటాయని ఆలోచించలేదు. నేను కాబట్టి వరుస పరాజయాలు తట్టుకోగలిగా. వేరేవాళ్లు అయితే దీనిని జీర్ణించుకోలేకపోయేవారు" అని ఆమె అన్నారు. 2000లో విడుదలైన 'రెఫ్యూజీ'తో కరీనా నటిగా ఎంట్రీ ఇచ్చారు. 2007లో వచ్చిన 'జబ్ వి మెట్' ఘన విజయాన్ని అందుకుంది. ఆమె నటనకు మంచి పేరు వచ్చింది.

# వివాహ బంధంలోకి సిద్ధార్థ్ - అదితి రావు

ఇంటర్నెట్‌డెస్క్: మార్చి 27 (తరణం బ్యూరో)నటుడు సిద్ధార్థ్ తన ప్రియురాలు, నటి అదితి రావు హైదరీ ని వివాహం చేసుకున్నారు. వనపర్తి జిల్లాలోని శ్రీ రంగాపూర్ రంగనాథ స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి జరిగింది.ఇరు కుటుంబాల పెద్దలు, అతి తక్కువ మంది బంధువులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సినీ ప్రముఖుల కోసం త్వరలోనే విందు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. అయితే, పెళ్లి విషయంలో ఇరు వర్గాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.అజయ్ భూపతి తెరకెక్కించిన 'మహా సముద్రం' కోసం సిద్ధార్థ్, అదితి తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఆ సినిమా షూట్‌లోనే వీరి మధ్య స్నేహం కుదిరింది. 'మహాసముద్రం' తర్వాత కలిసి ఫంక్షన్స్, పార్టీలకు హాజరయ్యారు. దీంతో వీరిద్దరూ ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం సాగింది. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదని.. తాము కేవలం స్నేహితులం మాత్రమేనని పలు సందర్భాల్లో ఈ జంట క్లారిటీ ఇచ్చింది. తాజాగా పెళ్లిపై వార్తలు రావడంతో సిద్ధార్థ్ అభిమానులు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతున్నారు.వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో అదితి రావు ఒకరు. అందుకే ఆమె ఆ సంస్థానానికి చెందిన దేవాలయంలో వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్‌కు ఇది రెండో వివాహం. గతంలో మేఘన అనే మహిళతో పెళ్లి జరిగింది. 2007లో వీరిద్దరూ



విడిపోయారు. అదితికి కూడా ఇది రెండో వివాహమే. గతంలో సత్యదీప్ మిశ్రాతో వివాహం కాగా.. 2012లో విడాకులు తీసుకున్నారు.

# రెండు భాగాలుగా రానున్న ఎన్టీఆర్ 31..వైరల్ అవుతోన్న అప్‌డేట్




ఇంటర్నెట్ డెస్క్: మార్చి 27 (తరణం బ్యూరో)చిత్ర పరిశ్రమలో దర్శక నిర్మాతలు కథను వివరంగా తెలపాలంటే సినిమాను రెండు భాగాలుగా రూపొందించాలని అభిప్రాయ పడుతున్నారు. ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించి సూపర్ హిట్ అందుకున్నారు.ఆయన దర్శకత్వం వహించే తర్వాత చిత్రాలకు కూడా అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నారు. గత ఏడాది డిసెంబరులో విడుదలై సూపర్ హిట్ అందుకున్న ప్రభాస్ 'సలార్' చిత్రానికి సీక్వెల్‌గా 'సలార్2: శౌర్యాంగ పర్వం' తెరకెక్కించేందుకు సిద్ధంగా ఉ న్నారు. ప్రస్తుతం ఆయన సినిమాలకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆయన ఎన్టీఆర్‌తో చేయనున్న చిత్రాన్ని రెండు భాగాలుగా రూపొందించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రానున్న మూవీ అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతం ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో బాలీవుడ్ నటి జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. శ్రీకాంత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఆ పాత్రలో ఆయన నటించలేరనుకున్నా

**అమిత్ శర్మ**

ఇంటర్నెట్ డెస్క్: మార్చి 27 (తరణం బ్యూరో)భారత ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం పాత్రలో అజయ్ దేవగణ్ నటిస్తున్న చిత్రం 'మైదాన్' రహీం జీవితం ఆధారంగా అమిత్ శర్మ దీనిని తెరకెక్కిస్తున్నారు. ప్రియమణి కథానాయిక. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అమిత్‌శర్మ అజయ్ దేవగణ్ గురించి మాట్లాడారు."అజయ్ దేవగణ్‌కు రహీం గురించి చెప్పి కథ వివరించాను. వెంటనే ఆయన 'నేను ఏం చేయాలో చెప్పు' అన్నారు. ఇందులో ఎక్కువ డైలాగ్స్ ఉండవని చెప్పాను. కానీ ఆయన ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. దాంతో ఆ పాత్రకు ఆయన న్యాయం చేయగలరా, లేదా అన్న సందేహం కలిగింది. ఇప్పుడు నా అభిప్రాయం తప్పని అర్థమైంది. 'సింగం' అజయ్ నుంచి ఆయన అబ్దుల్ రహీంగా మారడాన్ని 'మైదాన్'లో చూశాను. ఈ పాత్రలో ఆయన కాకుండా ఎవరూ నటించలేరు. దర్శకులను ఇబ్బందిపెట్టేలా అజయ్ ఎప్పుడూ ప్రశ్నలు వేయలేదు. ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడు రహీం గురించి పరిశోధనలు మొదలుపెట్టాం. రహీం కుమారుడిని, మరికొందరు ఫుట్‌బాల్ క్రీడాకారులను కలిశాను. ఆయన గురించి ఎన్నో



విషయాలు తెలుసుకున్న తర్వాత సినిమాను ప్రారంభించాం" అని అమిత్ శర్మ అన్నారు.

# రామ్‌చరణ్ బర్త్‌డే.. భక్తులకు సురేఖ అన్నదానం

ఇంటర్నెట్‌డెస్క్: మార్చి 27 (తరణం బ్యూరో)తన తనయుడు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా సురేఖ భక్తులకు అన్నదానం చేశారు. "'అత్తమ్మ కిచెన్' సారథ్యంలో 500 మందికి సురేఖ అన్నదానం చేశారు.చినజీయర్ స్వామి ఆశీస్సులతో అపోలో ఆస్పత్రిలోని దేవాలయంలో నిర్వహించిన పుష్కరోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం" అని ఇన్‌స్టాలో వీడియో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పనులను ఆమె దగ్గరుండి చూసుకున్నారు. ఉపాసన, కుటుంబసభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపు, రామ్‌చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు విషెస్ చెప్పారు."ఆస్కార్ పురస్కారం పొందిన చిత్రంలో నటించి, గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకున్న రామ్‌చరణ్‌కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సంపూర్ణ ఆనందం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. దైవ భక్తి మెండుగా ఉన్న చరణ్ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తాడు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటాడు. కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఒక విద్యార్థిలా నడుచుకుంటాడు. తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు వెళ్తున్న చరణ్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా" – పవన్ కల్యాణ్"మా గేమ్ ఛేంజర్ రామ్‌చరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. తుపాను మాదిరిగా యాక్షన్‌కు ముందు నువ్వు నిశ్శబ్దం, నిదానంగా ఉ ంటావు. ఆ తర్వాత మెరుపులు మెరిపిస్తావు. అభిమానుల పట్ల నువ్వు చూపించే ప్రేమ, వినయం ఎప్పటికీ మారదు. (జరగండి పాటను ఉద్దేశించి) నీకు నీ అభిమానులకు నేను ఇచ్చే పుట్టినరోజు కానుక ఇదే" – శంకర్"హ్యాపీ బర్త్‌డే చరణ్. ప్రేమ, వ్యక్తిత్వాన్ని మీరు మరింత వ్యాప్తి చేయాలని.. మరెంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నా. మరో అద్భుతమైన సంవత్సరాన్ని మాకు అందించాలని ఆశీస్తున్నా. లవ్ యూ చరణ్" – సాయి ధరమ్ తేజ్

# ఇదొక అద్భుతమైన చిత్రం.. ప్రేక్షకులు తప్పక సపోర్ట్ చేయాలి' - కమల్ హాసన్

ఇంటర్నెట్‌డెస్క్: మార్చి 27 (తరణం బ్యూరో)పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో బ్లెస్సీ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆడు జీవితం'మార్చి 28న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని తాజాగా అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్ ప్రముఖ దర్శకుడు మణిరత్నం (%ఝఅఱతీఎఝఎ%) వీక్షించారు. టీమ్‌ను మెచ్చుకుంటూ ప్రశంసల వర్షం కురిపించారు."బ్లెస్సీకి నా ధన్యవాదాలు. ఒక వ్యక్తి కథను ఈవిధంగా తెరపైకి తీసుకురావడం అంత సులభం కాదు. దర్శకుడి హార్డ్‌వర్క్‌కు ఇది నిదర్శనం. విభిన్న చిత్రాలు తెరకెక్కించాలనే తపన తెలుస్తోంది. సినిమా చూసి మణిరత్నం ఎంతో ఆశ్చర్యపోయారు. విరామ సమయంలో ప్రేక్షకులకూ మంచినీళ్లు తాగాలనే భావన కలుగుతుంది. పృథ్వీరాజ్ అద్భుతంగా నటించారు. కెమెరామెన్ పనితనాన్ని తప్పకుండా మెచ్చుకోవాలి. ఫిల్మ్‌మేకర్స్‌గా మేము దీనిని అర్థం చేసుకున్నాం. ప్రేక్షకులు కూడా దీనిని అర్థం చేసుకోని సపోర్ట్ చేయాలని కోరుతున్నా" అని కమల్‌హాసన్ అన్నారు. సినిమా అద్భుతంగా ఉందంటూ మణిరత్నం మెచ్చుకున్నారు. దీనిపై పృథ్వీరాజ్ స్పందించారు. "ఆడు జీవితం'కు దక్కిన పెద్ద అవార్డు ఇది" అని పోస్ట్ పెట్టారు. పృథ్వీరాజ్ యాక్టింగ్‌కు బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ సైతం ఫిదా అయ్యారు. స్పెషల్ షో చూడాలనుకుంటున్నట్లు చెప్పారు.90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసవెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా 'ఆడు జీవితం' తెరకెక్కించారు. 16 ఏళ్ల క్రితమే ఈ సినిమాతో తన ప్రయాణం మొదలైందని పృథ్వీరాజ్ తెలిపారు. నజీబ్ పాత్ర కోసం ఆయన 31 కిలోల బరువు తగ్గారు. ఆయనకు జోడీగా నటి అమలాపాల్ నటించారు.

# విశాఖలో కొనసాగుతున్న 'టైగర్ ట్రయాంఫ్-2024' యుద్ధ విన్యాసాలు



(విశాఖపట్నం.మార్చి27, తరణం ప్రతినిధి)భారత్,అమెరికా దేశాల మధ్య శాంతి,భద్రతకు సంబంధించి చేపట్టిన 'టైగర్ ట్రయాంఫ్-2024' యుద్ధ విన్యాసాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికిప్పుడు యుద్ధం సంభవిస్తే మనల్ని మనం ఏవిధంగా కాపాడుకుంటామనే అంశంతో చేపట్టిన ఈ విన్యాసాలు అదరహో అనిపిస్తున్నాయి.సంయుక్త విన్యాసాల్లో భాగంగా బుధవారం విపత్కర పరిస్థితుల్లో మేము సైతం అన్నట్టు తూర్పు నావికా దళం ఆధ్వర్యంలో సిబ్బంది విన్యాసాల్ని నీలి సంద్రంలో చేపట్టారు.

# మంచినీటి సమస్య పరిష్కరించిన ఎంపీడీవో



సిద్ధవటం మార్చి 27 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం మాధవరం గ్రామపంచాయతీ భద్రాద్రి బావ నారాయణ స్వామి వీధిలో మంచినీటి సమస్య ఏర్పడడంతో వాటిపై స్పందించిన మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు బుధవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య ను పిలిపించి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీలో ఎక్కడ త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాలని పంచాయతీ అధికారులకు ఆదేశించా మనీ తెలియజేశారు గ్రామంలో ఎక్కడైనా త్రాగు నీటి సమస్య ఉంటే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆ సమస్య వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసయ్య సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వైసీపీని భూస్థాపితం చేయడానికి మిగిలింది 47 రోజులు మాత్రమే.

**యువత భవిష్యత్తు టిడిపి తోనే.**
**రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.**
**ఆంక్షలు లేకుండా అర్హులకు**
**సూపర్ సిక్స్ పథకాలను.**
**మే 13 న తాడేపల్లి ప్యాలెస్ కూలీ పోతుంది.**

**మదనపల్లి జన గళం బహిరంగ సభ లో**
**చంద్రబాబు నాయుడు.**

మదనపల్లి మార్చి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ):వైసీపీని భూస్థాపితం చేయడానికి మిగిలింది 47 రోజులు మాత్రమేమిగిలివుందని మదనపల్లి జన గళం బహిరంగ సభ లో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బుధవారం రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం బెంగుళూరు బస్టాండ్ నందు జరిగిన బహిరంగ సభ లో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకతను ఓటురూపంలో చూపించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం నిజాయతీదే అన్నారు. ముస్లింల జీవితాలను ఛిద్రం చేసిన ఘనత వైకాపాదే అన్నారు. బటన్ నొక్కే ముఖ్యమంత్రి బటన్ నొక్కిన తర్వాత ఎంత బొక్కాడో చెప్పాలని నిలదీశారు. రావణాసుర పాలన అంతం అయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కరెంట్ బిల్లులు అమాంతం పెంచి పేదల రక్తాన్ని పీల్చే జలగను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. పెరిగిన కరెంట్, ఇంటిపన్నులు, పెట్రోల్, డీజిల్, రిజిస్ట్రేషన్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు మనసులో పెట్టుకుని ఓటు వెయ్యాలని కోరారు. నిరుద్యోగం పెరిగిపోయిందని జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను నట్టేట ముంచారని, మొదటి ఓటు వేసేవారు మీ జీవితాలను బాగుపరచుకోవాలంటే తెదేపాకు ఓటు వెయ్యాలని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే తామంతా మిత్రపక్షంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. మధ్యానికి అలవాటు పడినవారు పగలంతా కష్టపడి రాత్రి అయితే సంపాదించిన డబ్బులు పెరిగిన మద్యం ధరలకు పెట్టి ఇంటికి ఏమీ తీసుకెళ్లలేక నరకయాతన పడుతున్నారని తెలిపారు. ఓట్లకోసం అందరికీ మద్యం తాగిస్తారని ఆ మత్తులో ప్రజలు ఉంటే ఓట్లు వాళ్లే వేసుకుంటారని అన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంటుందన్నారు. అధికారులు ఇన్నాళ్లు అధికార పార్టీకి సహాయపడ్డారని అయితే ఉన్న కొన్ని రోజులు అయినా పారదర్శకంగా పనిచెయ్యాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో జీతాలు రాని పరిస్థితి ఉందని దాన్ని తెదేపా అధిగమించి అందరికీ సరైన సమయంలో జీతాలు అందజేస్తామని అన్నారు. రాష్ట్రం గంజాయి మత్తులో ఊగుతోందని మదనపల్లెలో కూడా గంజాయిని యువతకు అలవాటు చేశారని అన్నారు. మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైకాపాని ఓడించి తెదేపాకు పట్టం కట్టాలని కోరారు. తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో జగన్మోహన్ రెడ్డి లాంటి దద్దమ్మ ముఖ్యమంత్రిని చూడలేదని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రవేశపెట్టి హంద్రీనీవా మొదలు పెట్టానని గుర్తు చేశారు. మదనపల్లె ప్రజలకు తాగునీరు సాగునీరు అందించే దిశగా తాను ఎంతో కృషి చేస్తే, ఈ ఐదేళ్ల కాలంలో ఒక్క టీయంసీ నీరు కూడా ఇచ్చిన దాఖాలాలు లేవన్నారు. . ఓడిపోవడానికి వైకాపా సిద్ధం అన్నారు. వైసీపీ సమావేశాలకు స్వచ్ఛందంగా మనుషులు రారని మద్యం డబ్బులు పంచినా వారి సభలకు జనాలు రాలేదని అన్నారు. సొంత చెల్లిని గౌరవించలేని వాడికి రాష్ట్రంలోని ఆడపడుచులను ఎంత మాత్రం గౌరవిస్తాడో ఆలోచించాలని అన్నారు. దుర్మార్గాలు, నేరాలు, గోరాలు చేసేవారిని రాజకీయాలకు దూరం చెయ్యాలని అన్నారు. సంపద సృష్టించే పార్టీ ఎన్డీఏ అన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే సంపద సృష్టిస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఒక్కో ఆడబిడ్డకు నెలకు 1500 తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 15000దీపం పథకం కింద మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఆడవాళ్లు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ఆర్టీసీ ప్రయాణం,అన్నదాతకు సంవత్సరాని 20 వేలు ఇచ్చి 90: శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తామన్నారు. యువగళం పేరుమీద 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నారు. ప్రతి నెల 4 వేలు ఇంటి వద్దనే పెన్షన్, అన్న క్యాంటిన్ లు తెరుస్తామని ప్రకటించారు. రైతుల కు సబ్సిడీ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని, మాల మాదిగలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, టిడిపి నాయకులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చిత్తూరు, అన్నమయ్య జిల్లా ల ఎమ్మెల్యే అభ్యర్థులు, టిడిపి జనసేన పార్టీ ల నాయకులు కార్యకర్తలు మహిళలు, యువత ప్రజలు పాల్గొన్నారు.

# సి విజిల్, ఎన్ కోర్, ఈఎస్ఎంఎస్ ల ద్వారా అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నాం

**కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల**
**అధికారి అభిషిక్త్ కిశోర్**



అన్నమయ్య మార్చి 27( తరణం బ్యూరో)రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి... జిల్లాలో సి విజిల్, ఎన్ కోర్, ఈఎస్ఎంఎస్ ల ద్వారా అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.బుధవారం విజయవాడలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పెండింగ్ ఫామ్స్ 6, 7, 8, 8ఏ, ఎన్ కోర్, సి-విజిల్, ఈఎస్ఎంఎస్, కౌంటింగ్ కేంద్రాల ఎంపిక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వర్నబిలిటి మ్యాపింగ్, హోం ఓటింగ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలలో కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాలలో దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫామ్స్ 6, 7, 8, 8ఏ లపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సంబంధిత ఈఆర్ఓ అధికారులకు సూచించారు. సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరిచేలా కృషి చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ ఎస్డిసి వెంకటసుబ్బయ్య, వివిధ నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు



కడప మార్చ్ 27 (తరణం విలేకరి) మెగాస్టార్ చిరంజీవి కుమారుడు ప్రముఖ కథానాయకుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్ మరియు కడప మెగా అభిమాని అబ్బన గారి రాజగోపాల్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు కడప టౌన్ రామ్ చరణ్ యువశక్తి అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో మెగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అభిమానులకు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంద్రా రంజిత్, రాజశేఖర్ లు మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి మెగాస్టార్ గా ఎలా ఎదిగారో అదేవిధంగా రామ్ చరణ్ కూడా తన ప్రతిభ, పట్టుదల, కృషితో సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. మెగాస్టార్ తనయుడిగా ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పేద ప్రజలకు సహాయం అందించడంలోనూ, సామాజిక సేవా కార్యక్రమాలలోనూ దూసుకుపోతూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచారని పేర్కొన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ మెగా అభిమానులను అలరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు శీర్ల నాగరాజు వర్మ, గణేష్, తోటా సుమన్, వంశీకృష్ణ, కుమార్ నాయక్, బాలు నాయక్, సుధీర్ నాయక్, మౌలాలి, గిరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో ప్రభుత్వ స్థలం కనబడితే కబ్జా

**గ్రామ నౌకరు నుండి జిల్లా కలెక్టర్**
**వరకు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**
**మీడియా ముందు తమ గోడును**
**వెళ్లగక్కిన అద్దవారిపల్లె గ్రామస్తులు**



అన్నమయ్య మార్చి 27 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా జిల్లాల కలికిరి మండలంలో . భూములను కబ్జా చేయడం అక్రమ నిర్మాణం చేపట్టడం అడ్డు వచ్చిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తప్పుడు కేసులు పెట్టడం గ్రామంలోని కుటుంబాల మధ్య తగాదాలు సృష్టిస్తూ ప్రశాంతంగా ఉన్న పల్లెలో మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని,చివరికి జగనన్న ఇండ్లు కూడా గ్రామానికి రాకుండా చేస్తున్నారని అన్నమయ్య జిల్లా పరిధిలోని పీలేరు నియోజకవర్గం,కలికిరి మండలం,గుండ్లూరు గ్రామం అద్దవారిపల్లె గ్రామస్తులు మీడియా ఎదుట వాపోయారు.బుధవారం ఆ గ్రామానికి చెందిన పార్వతి రెడ్డి,అమర్నాథరెడ్డి తదితరులు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హోంలో మీడియాతో మాట్లాడుతూ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు గా వ్యవహరిస్తున్నారన్నారని అద్దవారిపల్లె గ్రామంలో కుటుంబాల మధ్య సమస్యలు సృష్టిస్తూ గ్రామంలో ప్రజా అవసరాల కోసం ఉన్న గ్రామ కంఠస్థలాలను,ప్రభుత్వ స్థలాలను,చివరికి పాఠశాల భవనాన్ని కూడా ఆక్రమించి గ్రామ ప్రజలందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనం తనదేనంటూ పాఠశాల స్థలాన్ని ఆక్రమించి,దౌర్జన్యానికి పాల్పడ్డారని చెప్పారు.గ్రామ తాగునీటి అవసరాల కోసం ఉన్న చేదబావిని కూడా దౌర్జన్యంగా పూడ్చివేసారు. అంగన్ వాడి కేంద్రం,కమ్యూనిటీ హాలు తదితర అవసరాల కోసం ఉన్న గ్రామ కంఠం స్థలాన్ని కూడా ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టి బాడుగలకు ఇచ్చుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకెళ్తే విచారణ కోసం వచ్చే తాసిల్దార్ , వీఆర్వోలు ఇతర అధికారులపై ఈ తండ్రి కొడుకులు తప్పుడు కేసులు పెడుతూ,ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ,భయభ్రాంతులకు గురి చేస్తూ గ్రామ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తండ్రి కొడుకులు ఇద్దరూ కలిసి నానా రకాలుగా పిటిషన్లు పెడుతూ గ్రామంలోని రైతులందరినీ ఇబ్బందులు పెడుతూ ప్రశ్నించిన వారిపైన తమకు అనుకూలంగా ఉన్న ఎస్సీ వారి చేత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిస్తూ అందరిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన చెందారు.తండ్రి కొడుకులు ఇద్దరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించి అమ్ముకుంటూ ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందన్నారు.ఫిర్యాదుల మేరకు గ్రామానికి వచ్చే అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేపట్టి వెళ్ళిపోతున్నారే తప్ప అన్యాయం జరిగిన ప్రజలకు న్యాయం చేయడం లేదన్నారు.సర్వేనెంబర్ 217 లో 1 ఎకరా 68 సెంట్లు,సర్వేనెంబర్ 152/3 బిలో 40 సెంట్లు,రెండు చింతమాండ్లు,చెరువు పొరంపోగు ఒక ఎకరా ఆక్రమించారన్నారు.గుండ్లూరులో చెరువు పొరంబోగు ఆక్రమించి అక్రమంగా భవనాలు నిర్మించి బాడుగలకు ఇచ్చాడన్నారు.వారు చేస్తున్న దౌర్జన్యాలను,అక్రమాలను అడ్డుకున్న అధికారులపై కూడా సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడుగుతూ తప్పుడు కేసులు పెడుతూ అధికారులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.గ్రామంలో ఆ తండ్రి కొడుకులు చేస్తున్న దౌర్జన్యాలు,అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన వారి వైపు నుండి ఎటువంటి స్పందన లేదన్నారు.ఆ తండ్రి కొడుకులు ఇద్దరు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నేతలు వెంట తిరుగుతూ గ్రామంలోని ప్రజలందరి మధ్య సమస్యలు సృష్టిస్తూ,కొంతమంది ఎస్సీలను తమ వెంట తిప్పుకుంటూ వారికి మద్యం తాపించి సమస్యలపై ప్రశ్నించిన వారిపై వారి చేత దాడులు చేస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .

# భూములను తిరిగి చేపల చెరువులు చేయమని రాసి ఇచ్చిన రైతులు




ఏలూరు, మార్చి, 27( తరణం ప్రతినిధి) నిడమర్రు గ్రామంలో ఈనెల 24 వ తేదీ నుండి సుమారు 170 పట్టా భూములలో రైతులు 93ట్రాక్టర్లు పెట్టి భూమి సాగు కొరకు దున్నకాలు చేస్తున్నారని అటవీ శాఖ అధికారులకు వారు రాత పూర్వకంగా ఇచ్చిన పత్రం లో ,వారు దున్నే భూమిని వ్యవసాయం కొరకు మాత్రమే ఉపయోగిస్తామని,చేపల చెరువులు చేయమని వ్రాసినారు. ఈరోజు అనగా 27.3.2024 న ,సదరు నిడమర్రు గ్రామ రైతులు భూములలో చేపల చెరువుల కొరకు గట్లు వేసుకు%శీ%టున్నారని అటవీ శాఖ కు అందిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు డి.ఎఫ్. ఓ.,హిమ శైలజబీఎఫ్. ఆర్. ఓ,శ్రీ సాయి, ఎఫ్. ఆర్. ఓ, రామలింగచారి మరియు 30 మంది అటవీశాఖ అధికారులు చేరుకున్నారు. వారి భూములకు సంబంధించిన సమాచారాన్ని , వారు సంప్రదాయక వ్యవసాయాన్ని చేపట్టేందుకు చేసేందుకు ఉన్న రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల్ని గురించి సమాచారాన్ని ఇవ్వవలసినదిగా కోరడమైనదన్నారు. వారు ఇచ్చిన రాత పూర్వకమైన ప్రతి లో వారు భూములను తిరిగి చేపల చెరువులు చేయమని రాసి ఇచ్చినారు. అటవీ శాఖ అధికారుల సమక్షంలో లో అగ్రికల్చర్ ఆఫీసర్, నిడమర్రు మండలం,అగ్రికల్చర్ అసిస్టెంట్బీ విల్లేజి అసిస్టెంట్, నిడమర్రుబీ విల్లేజి సర్వేయర్, నిడమర్రు తో పంచనామా చేయడం జరిగిందని డిఎఫ్ఓ హిమసాయి చెప్పారు.

# నేటి నుంచి క్రైస్తవ పవిత్ర దినాలు

## -పాస్కా పవిత్ర వార సంగ్యంములు
## -రెవ ఫాదర్ గుడిమే దేవ సహాయం

కడప చిన్నచౌక్ మార్చి 27 (తరణం విలేకరి)తపస్సు (దుఃఖ దినాలు) కాలంలోని చివరి రోజులలో ప్రవేశించనున్నామని, నేటి నుంచి మూడు రోజులు అత్యంత పవిత్రమైన దినాలుగా రానున్నవని ఈ చివరి కాలంలో రెట్టింపు కలిగిన విశ్వాసముతో ఎడతెగని ప్రార్థనతో దాన ధర్మాలతో ఉపవాసం ఆచరించి దేవునితో అత్యంత దగ్గరగా జీవించాలని, సెయింట్ జాన్ చర్చి మాసాపేట విచారణ గురువులు రెవ ఫాదర్ గుడిమే దేవ సహాయం కోరారు.బుధవారం మాసాపేటలోని తన కార్యాలయం నందు, పాస్కా పవిత్ర వార సాంగ్యాములను ఉద్దేశించి విలేకరులతో మాట్లాడుతూ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాస్కా పవిత్ర వారంలోని పరిశుద్ధ సాంగ్యాములు నేటి నుండి ప్రారంభం కానున్నాయని, క్రైస్తవ విశ్వాసులు ఆనాడు క్రీస్తు ప్రభువు అనుభవించిన శ్రమలకు సాక్షిగా నిలవాలని పవిత్ర సాంగ్యాములు పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు.పవిత్ర గురువారం, 12 మంది శిష్యుల పాదములు కడుగుట, కడరాత్రి భోజనము, దివ్య సత్ప్రసాద స్థాపన, అర్ధరాత్రి 12 గంటల వరకు పరిశుద్ధ ఆరాధన నిర్వహించబడును.పవిత్ర శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే)పురస్కరించుకొని అంతోని నగర్ నుండి (మాసాపేట సర్కిల్) గట్టాలా కల్వరి యాత్ర (నాటక రూపంలో) శ్రమల పాటుల చరిత్ర అనంతరం స్లీవ ముద్దు మొదలైన కార్యక్రమాలలో పాల్గొని కరుణామయుడు నీకోసం పడిన పాటుల చరిత్రలో ప్రత్యక్షగా



పాల్గొనాలని ఆయన కోరారు.పవిత్ర శనివారం, అర్ధరాత్రి పాస్కా జాగరణ, క్రీస్తు పునరుద్ధాన దివ్యబలి పూజ జరుగును అని అన్నారు.పవిత్ర ఆదివారం, క్రీస్తు పునరుద్ధాన మహోత్సవం జరగనుందని అన్ని కార్యక్రమాలలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొని క్రీస్తుఉత్థాన దీవెనలు పొందువాలని ప్రజలందరికీ, ముందస్తు క్రీస్తు పునరుద్ధాన శుభాకాంక్షలు తెలిపారు.

# భవిష్యత్తు కార్యాచరణ పై ఆర్ సి పి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం.

## -ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

కడప చిన్న చౌక్ మార్చి 27 (తరణం విలేకరి)కేంద్రం ,రాష్ట్రం లోని ప్రభుత్వాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోగా, ఎవరికివారుగా కేంద్రంలో 400 స్థానాలు వస్తాయని వారు ధీమా వ్యక్తం చేస్తే! రాష్ట్రంలో 175 స్థానాలలో మేమే వస్తామని ప్రతిపక్షమే ఉండదని మరొకరు ధీమా వ్యక్తం చేసుకుంటున్నారని, ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలో వారు ఆలోచించనీయకుండా, ప్రజలను గారడితో మాయ చేసి మభ్యపెడుతున్నారని,వీళ్ళందరి భావిత్యం త్వరలోనే తేలనుందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు .భవిష్యత్ కార్యాచరణ పై రాష్ట్ర విస్తృత సమావేశం ఆయన నివాసమందు సత్యసాయి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నాగన్నా అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశానికి రాయలసీమ ప్రాంతంలోని ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ,కేంద్రము, రాష్ట్రము రాయలసీమ ప్రాంతంను

ఉద్దేశపూర్వకంగానే ఎడారిగాను స్మశానం గాను నిత్యం కరువులు వలసలు ఆత్మహత్యలు నిరుద్యోగుల సమస్యలను, నీటి ప్రాజెక్టులను, ఉక్కుపరిశ్రమ ను, రైల్వే మార్గాలను,విస్మరించడంలో ఎవరికి వారే సాటిని ఆయన విమర్శించారు.భవిష్యత్ కార్యాచరణను రాష్ట్ర కమిటీ చర్చించనందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి రాయలసీమ జిల్లాల ప్రతినిధులు మక్బూల్ బాషా



మదగలం ప్రసాద్, తస్లిమ్, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

## -కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
## 246 ఫిర్యాదులకు 242 పరిష్కారం, రూ.26,00,376 ల నగదు, రూ.68,14,100 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్




కడప, మార్చి 27 ( తరణం బ్యూరో )జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 27-03-2024 (బుధవారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 4 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 53 ఫిర్యాదులు అందగా.. 50 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 3 ప్రోగ్రెస్ లోవున్నాయి అని కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 28 ఫిర్యాదులు అందగా.. 27 ఫిర్యాదులను పరిష్కరించగా 1 ప్రోగ్రెస్ లో ఉంది అని అన్నారు. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది అని ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది అని అన్నారు. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా




135 ఫిర్యాదులు అందగా 135 పరిష్కరించడం జరిగింది అని సోసియల్ మీడియా ద్వారా 15 ఫిర్యాదులు అందగా... 15 పరిష్కరమయ్యాయి అని అన్నారు. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి అని అన్నారు.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (26-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా



రూ.26,00,376 ల మేర నగదు, రూ.68,14,100 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 129 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవిని బీసీలకు ఇవ్వాలి

## -రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కడపజిల్లా పర్యటన ఏప్రిల్ 1వతేదికి వాయిదా.
## -కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు.



కడప, చిన్నచౌకు, మార్చి- 27-( తరణం విలేఖరి)-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ శాశ్వతఅధ్యక్షుడిగా కొనసాగుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే పార్టీ అధ్యక్షపదవిని బీసీలకు ఇవ్వాలని బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో గుండ్లకుంట శ్రీరాములు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సూచించారు. గతఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లుకలిపి 48 బీసీలకు కేటాయించామని చెప్పుకుంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో 11 స్థానాలుపెంచి 59 మందికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను సీఎం జగన్ కేటాయించి, బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేశారని చెప్పుకుంటున్నారు. అలాంటప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవిని బీసీలకు ఎందుకు కేటాయించకూడదని గుండ్లకుంట శ్రీరాములు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో వారసత్వ రాజకీయాలు పనికిరావని ఆయన ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సదర్ పార్టీకి పంపిన లేఖలు బట్టి తెలుస్తుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవిని బీసీలకు కేటాయించాలని గుండ్లకుంట శ్రీరాములు డిమాండ్ చేశారు.. పాతతేదీలతో ప్రభుత్వ భూములు ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు మార్చి 15వ తేదీ రెవెన్యూశాఖ కొన్ని జీఓల ద్వారా అనంతపురం జిల్లాలో 2692 ఎకరాలు , నంద్యాల జిల్లాలో 10,226 ఎకరాలు ఇండో సోల్ సోలార్ ప్రైవేట్ సంస్థకు, అదేవిధంగా గ్రీన్కో సంస్థకు కర్నూలు జిల్లాలో 386 ఎకరాలు, నంద్యాలజిల్లాలో 4800 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. ఎన్నికల కోడ్ 16వ తేదీ నుండి అమల్లో ఉండగా 15వ తేదీ విడుదలచేసిన జీవోను 26వ తేదీ గేజిట్ లో చూపించారు. కావున ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ యొక్క మొత్తం జీవోలను మొత్తం పరిశీలించి రద్దు చేయాలని కోరారు. షర్మిలపర్యటన ఏప్రిల్ 1కి వాయిదా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి కడపజిల్లా పర్యటన మార్చి 28 నుండి ఏప్రిల్ 1వ తేదీకి అనివార్య కారణాలవల్ల వాయిదాపడిందని శ్రీరాములు పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, పిసిసి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపూరు వెంకటరమణారెడ్డి, వేమయ్య, రామకృష్ణ అలియాస్ బద్రీ పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై కొరడా!!

## -జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ
## -583 ఫిర్యాదులకు 564 పరిష్కారం
## -రూ 61.10 లక్షల విలువైన నగదు, లిక్కర్, ఇతర వస్తువుల సీజ్
## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



రాయచోటి, మార్చి 27 ( తరణం బ్యూరో) జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 583 ఫిర్యాదులు అందగా.. 564 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా.. ఇప్పటివరకు మొత్తం 583 ఫిర్యాదులు అందగా.. 564 ఫిర్యాదులను పరిష్కరించగా 19 ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని అన్నారు.సి విజిల్ ద్వారా 74 ఫిర్యాదులు అందగా.. 74 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని ప్రింట్ మీడియా ద్వారా 52 ఫిర్యాదులు అందగా.. 52 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని అన్నారు.కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 16 ఫిర్యాదులు అందగా.. 9 ఫిర్యాదులను పరిష్కరించగా, 07 ప్రగతిలో ఉన్నాయి అని డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 7 ఫిర్యాదులు అందగా.. 7 పరిష్కరించడం జరిగింది అని అన్నారు.ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 72 ఫిర్యాదులు అందగా.. 72 పరిష్కరించడం జరిగింది అని ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 337 ఫిర్యాదులు అందగా 328 పరిష్కరించడం జరిగింది అని 09 ప్రగతిలో ఉన్నాయి అని అన్నారు.ఆఫ్ లైన్ ద్వారా 25 ఫిర్యాదులు అందగా... 22 పరిష్కరించగా మూడు ప్రగతిలో ఉన్నవి అని అన్నారు.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (27-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.61.10 లక్షల విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.26.81లక్షల మేర నగదు, రూ.14.89 లక్షల విలువైన లిక్కర్, రూ.1.40 లక్షల విలువైన గంజాయి, రూ. 17.90 లక్షల విలువైన బంగారు, వెండి మరియు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది అని ఎంసిసి అతిక్రమణల క్రింద 07 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.